




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 246

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 8 ఫిబ్రవరి 2024


## రూ.2.86 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్

● వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిచ్చాం: మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ● బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రూపకల్పన● చాణక్యుడి తరహాలో సీఎం జగన్ పాలిస్తున్నారని ప్రశంస



**వెలగపూడి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86,389 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.2,30,110 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.30,530 కోట్ల మూలధన వ్యయంతో పద్దును ప్రతిపాదించారు. రూ.24,758 కోట్ల రెవెన్యూ లోటు, రూ.55,817 కోట్ల ద్రవ్యలోటును అంచనా వేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో 3.51 శాతం మేర ద్రవ్యలోటు, 1.56 శాతం రెవెన్యూ లోటు ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినా ఏప్రిల్ నుంచి జులై నెలల వరకే ఆమోదం తీసుకుంటారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్నికల తర్వాత కొత్తగా కొలువుదీరే ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

**బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం..** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఏపీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ చాణక్యుడి తరహాలో పాలన అందిస్తున్నారని కొనియాడారు. బుధవారం అసెంబ్లీలో ఓట్ ఆన్ బడ్జెట్ ప్రవేశపెట్టి మంత్రి బుగ్గన ప్రసంగించారు. అంబేద్కర్ ఆశయాలే తమ ప్రభుత్వానికి ఆదర్శమని, రాష్ట్రంలోని ఏ బలహీన వర్గాన్నీ విస్మరించకూడదన్న వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో ఈ బడ్జెట్ కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐదేళ్ల కిందట తాను ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ప్రసంగాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి పాత, మూస పద్ధతులతో కాకుండా సరికొత్త విధానాల్ని అవలంబించామని బడ్జెట్ ప్రసంగంలో మంత్రి బుగ్గన తెలిపారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా పౌరసేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టామన్నారు.

**బడ్జెట్ స్వరూపం..** వార్షిక బడ్జెట్ రూ. 2,86,389.27 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ. 2,30,110.41 కోట్లు, మూలధన వ్యయం రూ. 30,530.18 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 24,758.22 కోట్లు, ద్రవ్య లోటు రూ. 55,817.50 కోట్లు, జీఎస్డీపీలో ద్రవ్యలోటు 3.51 శాతం, రెవెన్యూ లోటు 1.56 శాతం

## చంద్రబాబు నిజాయితీపరుడని జగన్మోహన్ రెడ్డే రుజువు చేశాడు

● 53రోజులు చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించారు ● స్కిల్ కేసులో ఒక్క ఆధారం కూడా కోర్టుకు జగన్ సర్కార్ చూపలేకపోయింది● పార్టీకోసం, నాయకుడికోసం ప్రాణాలొదిలిన కార్యకర్తలను ఆదుకోవడం నా కర్తవ్యం ● చంద్రబాబు సతీమణి భువనేశ్వరి





**చిలకలూరిపేట,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం ఆధారాల్లేని ఓ కేసులో కుట్ర పూరితంగా ఇరికించి 53 రోజులు అక్రమంగా జైల్లో నిర్బంధించిందని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. చిలకలూరిపేట నియోజక వర్గం, యడ్లపాడు గ్రామంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలు, మహిళలను ఉద్దేశించి భువనేశ్వరి ప్రసంగించారు. ఈ సందర్భంగా భువనమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టిన విషయం ప్రపంచమంతా తెలిసిన విషయమే.బీయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చంద్రబాబు పెద్దపెద్ద కంపెనీలను తీసుకొచ్చారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తప్పుబట్టింది. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో అవినీతి జరిగిందని, ప్రజాధనాన్ని చంద్రబాబు లూటీ చేశారని ఎలాంటి ఆధారాల్లేకుండా కేవలం ఆరోపణలతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో జగన్ సర్కార్ ఒక్క ఆధారాన్ని కూడా కోర్టుకు ఇవ్వలేకపోయింది. అంటే చంద్రబాబు నిజాయితీపరులని జగన్మోహన్ రెడ్డే ఒప్పుకున్నాడు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక, మనస్తాపానికి గురై పార్టీ బిడ్డలు మృతిచెందారు. వారి కుటుంబాలను పరామర్శించడం, వారిని ఓదార్చడం నా కర్తవ్యం. నా కర్తవ్యాన్ని మర్చిపోకుండా నేడు పార్టీ బిడ్డల కుటుంబాలను కలిసి, పరామర్శిస్తున్నాను. నాకు సంఘీభావం తెలిపేందుకు ఎండను సైతం లెక్క చేయకుండా పెద్దఎత్తున కదలివస్తున్న కార్యకర్తలు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబంపై రాష్ట్ర ప్రజలు, మహిళలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నా ప్రాణాలకు ముప్పు

● సీఎం జగన్‌పై షర్మిల సంచలన ఆరోపణలు

● ప్రత్యేక హోదా ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు● ఏపీ సి సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల





**అమరావతి,కలంకౌంటర్ :** తన భద్రత విషయంలో ఏపీ సీఎం జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు . ఏదో కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని అన్నారు. బుధవారం బహిరంగ సభలో మాట్లాడిన వైఎస్ షర్మిల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తాను తిరిగినప్పుడు తనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు షర్మిల. కానీ అందుకు విరుద్ధంగా భద్రతను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఒక మహిళని అని కూడా చూడకుండా, ఒక పార్టీకి అధ్యక్షురాలిని అనే గౌరవం కూడా లేకుండా అవమానిస్తున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తనకు సెక్యూరిటీ కల్పించడం లేదంటే ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి ఉందా? అని ప్రశ్నించారు. 'మీకు సెక్యూరిటీ, మీ పెద్ద కోటలో మీరు ఉంటే సరిపోతుందా?' అని సీఎం జగన్‌ను నేరుగా అటాక్ చేశారు. ప్రతిపక్షాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం లేదా? అని ఫైర్ అయ్యారు. అంతేకాదు తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రమాదం సంభవించడమే కాక, ప్రమాదం కల్పించే వారిలో కూడా మీవారు కూడా ఉంటారనేగా దాని అర్థం అంటూ సీఎం జగన్‌ను టార్గెట్ చేస్తూ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదు నుండి ఇండిగో విమానంలో ఏపీ సి సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కెవిపి రామచంద్రరావు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోగా ఎయిర్ పోర్టులో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సుంకర పద్మశ్రీ, నరహరిశెట్టి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టులో మీడియాతో వైఎస్ షర్మిల మాట్లడుతూ అసెంబ్లీ సమావేశంలో ఈసారైనా ప్రతిపక్షమైన పాలకపక్షమైన ఆంధ్ర రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి ఆలోచించవలసిన పరిస్థితి ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు ముఖ్యమంత్రి జగన్ కి లేఖల రూపంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు యొక్క హక్కుల తీర్మానం చేయాలని సూచించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు అన్నారు. రాజధాని కల సాకారం చేసుకోవడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు కాబట్టి గత పది ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం లో ఉన్నది బీజేపీ అయినా సరే ఒక్క సంవత్సరం కూడా ఆంధ్ర గురించి ఆలోచించలేదన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఐదు సంవత్సరాలు చంద్రబాబు నాయుడు, ఐదు సంవత్సరాలు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఏ ఒక్కరు రాష్ట్రం గురించి ఆలోచించలేదని విమర్శించారు. వాళ్ళ స్వలాభం కోసం ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెట్టారని, ఈసారైనా సరే అసెంబ్లీ సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర హక్కుల తీర్మానాన్ని ప్రజల కోసం పాస్ చేయాలని కోరారు. ఆంధ్ర కి ప్రత్యేక హోదా బిజెపి పార్టీ ఎందుకు ద్రోహం చేసిందో పోలవరం ఎందుకు దోహం చేసిందో వీటన్నిటి గురించి అసెంబ్లీలో చర్చలు జరిగి తీర్మానాన్ని రాష్ట్రపతికికి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఒకరేమో కుర్చీ ఎలా కాపాడుకోవాలని ఒకరేమో కుర్చీ ఎలా సంపాదించాలి అనే పనిలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించే పరిస్థితి లేదు. బిజెపి పొత్తు పార్టీలైన వైసిపి టిడిపి జనసేన పార్టీలను ఇంటికి పంపించాలని కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తేనే మనకు ప్రత్యేక హోదా సాధ్యమవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఏపీ సీసీ అధ్యక్షురాలిని నేను రాష్ట్రంలో తిరిగే పరిస్థితి ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నాకు భద్రత కల్పించాలి. కానీ అవేవీ పెట్టకుండా మహిళా అని చూడకుండా, కనీసం మేము అడిగినా కూడా మాకు సెక్యూరిటీ కల్పించడం లేదు అంటే మీకు ప్రజాస్వామ్యం గురించి చిత్తశుద్ధత ఉందా ప్రజాస్వామ్యం అని అసలు మీకు గుర్తుందా అని ప్రశ్నించారు. మీకు సెక్యూరిటీ ఉంటే సరిపోతుందా మిగతా వారికి మిగతా నాయకులకు ప్రజలకు భరోసా కల్పించవలసిన పరిస్థితి ప్రతిపక్షాలకు రక్షణ కల్పించవలసిన పరిస్థితి లేదా. అంటే మా చెడు కోరుకుంటున్నారనే కదా అర్థం. ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని అన్నారు.

## అమెరికాలో హైదరాబాద్ వ్యక్తిపై జరిగిన దాడి మీద స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ, కలంకౌంటర్ :** అమెరికాలో తెలుగు విద్యార్థుల మీద జరిగిన దాడుల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ మజ్హర్ అలీపై నలుగురు దుండగులు దాడి చేయడం తీవ్ర కలతకు గురి చేసిందన్నారు. ఇటీవల ఓహియోలో బి.శ్రేయాష్ రెడ్డిపై కూడా దాడి జరగడంతో అతను మృతి చెందారు. వరుసగా తెలుగు విద్యార్థులపై దాడులు జరగడం ఆందోళనను కలిగిస్తోందన్నారు. తెలుగు విద్యార్థుల భద్రతపై తమ ఆందోళనను అమెరికాకు తెలపాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అమెరికాతో పాటు ఇతర దేశాల్లో విద్యను అభ్యసిస్తున్న తెలుగు విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ఎక్కడ ఉన్నా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అమెరికాలో ఉన్నత విద్యకోసం వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి సయ్యద్ మజ్హర్ అలీపై దాడి జరిగింది.




## శ్రీశైలం పర్యటనలో బీహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

● మల్లికార్జున సత్రాన్ని అభినందించిన ఎమ్మెల్యేలు.





**శ్రీశైలం,కలంకౌంటర్ :** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో 17 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్నారు అనంతరం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ ఆర్యవైశ్య సత్రానికి చేరుకున్నారు వారందరూ ఇక్కడ అల్పాహారం చేశారు ఈ సందర్భంగా సత్రం డైరెక్టర్లు డాక్టర్ వంశీకృష్ణ తో పాటు మిగతా 17 మంది బీహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సన్మానం చేశారు ఆర్యవైశ్యులు శ్రీశైలం క్షేత్రంలో ఇలాంటి సత్రాలు ఏర్పాటు చేసి ఉచిత భోజనం వసతులను కల్పించి భక్తులకు సహకరిస్తున్న వైశ్యులు ను వారంతా అభినందించారు కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్య సంఘంఅధ్యక్షులు బచ్చు రామకృష్ణ మల్లికార్జున సత్రం ఉపాధ్యక్షులు విసనకరల చంద్రకుమార్ వంగూరు వెల్దండ అచ్చంపేట మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడిశెట్టి సురేష్ ఉప్పు ఆంజనేయులు ఆకుతోట లక్ష్మినారాయణ సత్రం డైరెక్టర్లు పోలిశెట్టి చిదంబరు మిడిదొడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు

## పరామర్శ.. ఆర్థిక సాయం



**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** చేవెంద్ర గ్రామానికి చెందిన బాలుడికి ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదానికి గురయ్యాడు . ఈ విషయం తెలుసుకున్న పెడన నియోజవర్గంజనసేన పార్టీనాయకులు సెంట్రల్ ఆంధ్ర ఎలక్షన్ కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ మంగళవారం ఆ బాలుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు.అనంతరం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. తల్లి తండ్రి చనిపోయిన ఆ బాలుడిని ప్రస్తుతం నానమ్మ పోషిస్తుంది.వీరికి భవిష్యత్తులో జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉచ వెంకయ్య , ఉపాధ్యక్షులు చీరల నవీన్ కృష్ణ, పెడన మండల కార్యదర్శి దాసరి నాని, చెన్నూరు గ్రామ అధ్యక్షులు ఎర్రం శెట్టి దేవేంద్ర ప్రసాద్ మరియు వరుదు రాము ,పులేటి దుర్గారావు, నల్లమోతు అశోక్ వరుదు సాయి, జనసైనికులు పాల్గొన్నారు

## ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో కొమ్మారెడ్డికి బహుమతులు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బాపట్ల టిటిడి కళ్యాణ మండపంలో ఈనెల 4న వై ఎన్ ఆర్ అకాడమీ వారు ఇంటర్ స్టేట్ ఇన్విటేష నల్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బంటుమిల్లి కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ పోటీలలో 500 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు ఈ పోటీలో ఆన్లైన్లో జరిగాయి. 9 సంవత్సరాలలోపు కటా విభాగంలో పీ మోక్షిత, 12 సంవత్సరాల కటా విభాగంలో బి చాతుర్య ప్రథమ స్థానము సాధించగా 12 సంవత్సరాల కటా వి భాగంలో సిహెచ్ మోహన్ ద్వితీయ స్థానము, అలాగే జి.ఎస్ హర్షిత, వి.ధాన్విక, ఆరు సంవత్సరాల కటా విభాగంలో కేశరణ్య, 10 సంవత్సరాల భాగంలో ఎండి సయ్యద్ అన్వర్లు తృతీయ స్థానాలు సాధించారు వీరిని వీరికి శిక్షణ ఇచ్చిన కరాటే కోచ్ వెంకటేశ్వరాలను పాఠశాల డైరెక్టర్ కోమటిరెడ్డి కిషోర్ అభినందించారు.

## ఆ చట్టం రీ కాల్ చేయాలి - మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం లీగల్,కలంకౌంటర్ :** ప్రజల హక్కులను హరించే ఏపీ భూ యాజమాన్య హక్కుల చట్టం తక్షణమే రీకాల్ చేయాలని మచిలీపట్నం జిల్లా బార్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నూతన చట్టం ఏకపక్షంగా రాత్రికి రాత్రి తీసుకురావడంతో దీన్ని చీకటి చట్టంగా అభివర్ణించారు. సివిల్ కోర్టు యొక్క పరిధిని తగ్గిస్తూ ప్రజల భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వం చే నియమించిన అధికారికి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించాలంటే ప్రజలు హైకోర్టుకు వెళ్లాలనే నిబంధన ఆ చట్టంలో పెట్టడం వల్ల న్యాయం ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 41ఎ నోటీసు ద్వారా క్రిమినల్ కేసులలో వృత్తిని కోల్పోయిన న్యాయవాదులు నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ టైటిలింగ్ యాక్ట్ జీ.వో.512/23 వలన సివిల్ కోర్టు పరిధి కూడా పూర్తిగా తగ్గిపోతుందని తెలియజేశారు. తద్వారా న్యాయ వ్యవస్థ యొక్క పవిత్రతను కోల్పోతామని )న్యాయ వ్యవస్థను దెబ్బతీసే విధంగా వైసిపి ప్రభుత్వం ఈ విధమైన చీకటి చట్టాలు తీసుకురావడం అన్యాయమని పేర్కొన్నారు. తక్షణమే ఈ సమస్యను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో దీనికి పరిష్కారం మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు.

## 'కాపీ' కొట్టడమే.. టీడీపీ కాపీరైట్..పేటెంట్ రైట్ : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

● నిరసనలతో సభ జరగకుండా చేయాలనేదే ప్రతిపక్షాల కుట్ర ● 9 మంది టీడీపీ సభ్యులపై ఒకరోజు పాటు సస్పెన్షన్ వేటు

**వెలగపూడి,కలంకౌంటర్ :** 'కాపీ' కొట్టడమే తెలుగుదేశం పార్టీ కాపీ రైట్..పేటెంట్ రైట్ అని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో అన్నారు. 'బైబై బాబు' నినాదాన్ని కాపీ కొట్టి ఇప్పుడు ఆందోళన చేస్తుండడమే అందుకు నిదర్శనమన్నారు. బుధవారం కరపత్రాలతో టీడీపీ నిర్వహించిన ఆందోళన కూడా కాపీయే అన్నారు. పక్క రాష్ట్రాల్లోని ప్రఖ్యాత పథకాలను తీసుకువచ్చి వాటిని కాపీ చేసి అమలు చేస్తామని టీడీపీ చెప్పడం కాపీకి పరాకాష్ఠ అన్నారు. కేవలం సభను జరగనీయకుండా చేయడమే లక్ష్యంగా విపక్షాలు ఆందోళన చేస్తుందన్నారు. పేపర్లు చింపి స్పీకర్ కు విసిరేసి, గట్టిగా అరిచి టీవీల్లో కనబడడం కోసమే మినహా ప్రజా సమస్యలపట్ల టీడీపీకి చిత్తశుద్ధిలేదన్నారు. ఆందోళన చేయడానికి ఇష్టపడని టీడీపీ సీనియర్ నాయకులను సైతం బలవంతం చేసి పోడియం దగ్గరకు లాగుతుండడం బాధాకరమన్నారు. ఉపముఖ్యమంత్రి, హోం మంత్రిగా గతంలో బాధ్యతలు నిర్వహించిన నిమ్మకాయల చినరాజప్ప, అనుభవజ్ఞులైన గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గణ వెంకటరెడ్డిలకు ఆందోళన చేయడం ఇష్టం లేకున్నా టీడీపీ ఆందోళనకు పురిగొల్పుతుందన్నారు. యావత్ రాష్ట్ర ప్రజలు ఎదురుచూసే బడ్జెట్ డే రోజు ఇలా ఆందోళన చేయడం, అడ్డుపడడం వల్ల సభకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో తగు చర్యలు చేపట్టాలని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూచన మేరకు టీడీపీ సభ్యులైన నందమూరి బాలకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, వెంకటరెడ్డి నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, నిమ్మల రామనాయుడు, రామరాజు, డోలా బాల వీరాంజనేయస్వామిలను ఒక్కరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు.. జిల్లా కలెక్టర్ రాజాబాబు





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు తెలిపారు. బుధవారం బంటుమిల్లి మండలం కృత్తి వెన్నుమండలం లోని పలు మెగా రక్షిత మంచినీటి పథకాల పనితీరు పరిస్థితిని జిల్లా కలెక్టర్ రాజాబాబు, జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక ,పెడన నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము లు ఇరిగేషన్ అధికారులతో పర్యటించి పరిశీలించారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలోని మెగా రక్షించిన మంచినీటి పథకం చెరువును ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు జెడ్పీ చైర్మన్ హారిక, వైఎస్ఆర్సిపి పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల రాము స్వయంగా పరిశీలించారు వేసవి తరుణంలో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం కృత్తివెన్నుమండలం సేతనపల్లిలో గల మెగా రక్షిత మంచినీటి పథకంచెరువును కూడా వారు పరిశీలించారు. ఈ పరిధిలో ఇరిగేషన్ అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## టి ఆర్ ఆర్ కళాశాలలో ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన సదస్సు





**కందుకూరు,కలంకౌంటర్ :** టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ వారి ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ (APCNF) వారి సహకారంతో న్యాచురల్ ఫార్మింగ్ (ప్రకృతి వ్యవసాయం) మీద అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా APCNF, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (DPM), డాక్టర్ డి మాలకొండయ్య APCNF సిబ్బంది సునీత, ధనమ్మ, వంశీ రైతులైనటువంటి మాధవ్, రాజా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం రవి కుమార్ అధ్యక్షతన జరిగినది. కళాశాలలోని బోటనీ విద్యార్థులకు డీ.పి.ఎం. ఆర్గానిక్ ఫార్మింగ్ లో అనేక సస్యరక్షణ మెలకువల గురించి, ప్రకృతి ఆహారం వినియోగం వల్ల ఉపయోగాల గురించి మరియు ప్రకృతి ఆహారం పండించడంలో ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా, సస్యరక్షణ చర్యలు ఏ విధంగా చేపట్టాలి -అనే విషయాలను కూలం కుషంగా వివరించడం జరిగింది. విద్యార్థులకు APCNF సిబ్బంది , జీవామృతం, పచ్చి మిర్చి వెల్లుల్లి ద్రావణం మరియు నీమాస్త్రము తయారీ విధానము మరియు వాటి వలన కూరగాయ పంటలకు ఏ విధముగా ఉపయోగపడతాయో వాటిని తయారు చేయించి , వాడే విధానాన్ని తెలపడం జరిగింది. అంతేకాకుండా కూరగాయల పండించడంలో పెరమూన్ ట్రాప్స్ మరియు జిగురు అట్టల వలన ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది. వారు కళాశాలలో ప్రాంగణంలో ఉన్న ఫ్రూట్ ట్రీ గార్డెన్, మెడిసినల్ గార్డెన్ సందర్శించి వాటికి కావలసినటువంటి సస్యరక్షణ చర్యల గురించి చక్కగా వివరించడం జరిగింది. డిపిఎం కళాశాలలో మెడిసినల్ గార్డెన్లో పుల్లజెముడు మొక్కను నాటడం జరిగింది. ఇటువంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు విద్యార్థులు అవగాహన కల్గిఉండడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఇన్చార్జ్, డాక్టర్ తిరుపతి స్వామి మరియు ఎం బాలు నాయక్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద నిరంతర తనిఖీలు కొనసాగాలి

● కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో గంజాయి, నాటు సారా, అక్రమ మద్యం, నగదు, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టవలసిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారి సిబ్బందిపై ఉందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి దావులూరు చెక్ పోస్ట్ ను సందర్శించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. రవాణా సాగించే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, వాహనాలు తనిఖీ చేసేటప్పుడు వాహన డ్రైవర్లు యజమానులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ, ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని, నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే ఏ ఒక్క వస్తువును జిల్లాలోకి ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ తెలిపారు.

## నాపై ఏదో కుట్ర చేస్తున్నారు : షర్మిల



**విజయవాడ,కృష్ణజ్యోతి :** తన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో తాను తిరిగినప్పుడు తనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. తనకు సెక్యూరిటీ కల్పించడం లేదంటే ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. తనకు సెక్యూరిటీ కల్పించకపోవడం అంటే.. తన చెడు కోరుకుంటున్నారనేగా అర్థం అని షర్మిల మండిపడ్డారు.

## బదిలీలలో భాగంగా భాధ్యతలు చేపట్టిన వీర్రాజు..



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఐ.వీర్రాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. 2013 బ్యాచ్ కి చెందిన వీర్రాజు పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నుండి గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు...

## ఈ రాష్ట్రాన్ని నాశనం చేసే ఘనత జగన్దే..



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ఈ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి అభివృద్ధి అంటూ ప్రగల్భాలు పలుకుతున్న జగన్ కే ఘనత దక్కుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.ఎన్ మూర్తి యాదవ్ అన్నారు బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రాన్ని తునాతునకలు చేశాడు ఫైనాన్షియల్ రాజధాని గా వుండే విశాఖనుదోచుకున్నాడు.11 లక్షల కోట్లు అప్పులు తెచ్చాడువిశాఖలో ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర స్థిరాస్తులపై 25 వేల కోట్ల అప్పులు తెచ్చాడు దీనికి వడ్డీ లు ఎంత కడుతున్నాడో ఆర్టీఐ లో దరఖాస్తు చేస్తే సమాచారం లేదని చెప్పారు బిపిఎస్ కోసం చేసిన వసూళు ఏమి చేశారో తెలీదు వాటికి ఆథరైజేషన్ లేదని తెలిసింది అని అన్నారు జి వి యమ్ సి పరిధిలో వాటికి సమాధానం లేదు విశాఖలో 50 వేల కోట్లు ఆస్తులు తారుమారు చేశారు అని ఆరోపించారు ఈ నష్టం ఎవరు భరిస్తారు అని ప్రశ్నించారు ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు

## ములగాడ ఎమ్మార్వో గా శ్రీనివాస్ మిశ్రా...



**మల్కాపురం,కలంకౌంటర్ :** విశాఖ నగర పరిధిలోగల మొలగాడ తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం శ్రీనివాస్ మిశ్రా ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎమ్మార్వో దాడి వీరభద్రరావు బదిలీ కావడంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మిశ్రా మాట్లాడుతూ కార్యాలయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు సకాలంలో అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# టెట్ మరియు డిఎస్సి-2024 పరీక్షల షెడ్యూల్ విడుదల

● డిఎస్సి ద్వారా 6వేల 100 పోస్టుల భర్తీకి చర్యలు ● ఈనెల 8న టెట్ కు,12న డిఎస్సికి నోటిఫికేషన్లు జారీ ● పరీక్షలకై రాష్ట్రంలోని కేంద్రాలతోపాటు హైదరాబాదు,చెన్నై,బెంగుళూరు, బరంపురంల్లో కూడా పరీక్షా కేంద్రాల ఏర్పాటు ● ఈప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకూ 14వేల 219 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ ● రెండు టెస్టులు కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సబిటి)విధానంలో నిర్వహణకు ఏర్పాట్లు ● ఈఐదేళ్ళలో విద్యారంగం అభివృద్ధికి 73 వేల కోట్లు ఖర్చు చేశాం ● రాష్ట్ర విద్యాశాఖామాత్యులు బొత్స సత్యనారాయణ



**అమరావతి,కలంకౌంటర్** : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న6వేల 100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు టీచర్ రిక్రూట్మెంట్ టెస్ట్(డిఎస్సి)ని నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.ఈమేరకు బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఎపి టెట్ మరియు డిఎస్సి 2024 పరీక్షల షెడ్యూలను విడుదల చేశారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏడు యాజమాన్యాలు కింద ఉన్న అనగా జిల్లా పరిషత్,మండల పరిషత్, మున్సిపల్,ఎపి మోడల్ స్కూల్స్,ఎపి రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూటషన్ సొసైటి,ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ,(గురుకులం),ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ(ఆశ్రమ్),ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసేటీ,మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సొసైటీల కింద పనిచేస్తున్న విద్యాసంస్థల్లోని ఖాళీలన్నిటి భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వాటిలో ఎస్జిటి 2వేల 280 ఖాళీలు,స్కూల్ అసిస్టెంట్ 2వేల 299,టిజిటి 1264,పిజిటి 215, ప్రిన్సిపల్స్ 42 ఖాళీలు కలిపి మొత్తం 6వేల 100 పోస్టులను డిఎస్సి 2024 ద్వారా భర్తీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. కాగా ఈప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకూ 14వేల 219 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వివరించారు.వచ్చే ఏప్రిల్ నాటికి ఖాళీ అయ్యే ఉపాధ్యాయ ఖాళీలన్నిటినీ రానున్న డిఎస్సి ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాకు స్పష్టం చేశారు.అంతే గాక జీరో వేకెన్సీ అనే విధానంతో ఖాళీలన్నిటినీ భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స తెలిపారు. ఎపి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(ఎపిటెట్)కు సంబంధించి ఈనెల 8న నోటిఫికేషన్ జారీ చేసి ఈనెల 27 నుండి మార్చి 9 వరకూ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి)విధానంలో పరీక్షలు నిర్వహించి మార్చి 14న ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.అదే విధంగా డిఎస్సికి సంబంధించి ఈనెల 12న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని,మార్చి 15 నుండి 30 వరకూ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో పరీక్షలు నిర్వహించి ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.సమీప రాష్ట్రాల్లో నివసిస్తున్నతెలుగు అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈపరీక్షల నిర్వహణకు రాష్ట్రంలోని కేంద్రాలతో పాటు హైదరాబాదు,బెంగుళూరు, చెన్నై,బరంపురంల్లో కూడా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ కూడా అభ్యర్ధులకే ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.డిఎస్సిలో ఎంపికైన వారికి జూన్ లో ఉపాధ్యాయ నియామక ఉత్తర్వులను జారీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఈప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని ఈఐదేళ్ళలో విద్యపై 73 వేల కోట్ల రూ.లను ఖర్చు చేయడం జరిగిందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.వారం రోజుల క్రితం ఐబితో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ మాట్లాడుతూ ఎపి టెట్,డిఎస్సి 2024 షెడ్యూల్ వివరాలు వివరించారు.జిల్లాల వారీగా ఖాళీల వివరాలను రిజర్వేషన్లతో సహా నోటిఫికేషన్లో పొందుపర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులకు టెక్నాలజీ లెడ్ టెస్టింగ్ ట్రైనింగ్ కార్యాక్రమాలను నిర్వహించడం జరుగుతుందని,అదే విధంగా ఆంగ్లమాధ్యంపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ టెట్,డిఎస్సి పరీక్షల నిర్వహణపై ఫిర్యాదుల నివృత్తికి ఈనెల 8వ తేదీ నుండి విద్యాశాఖ కమీషనర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుంది తెలిపారు. ఇంకా ఈసమావేశంలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమీషనర్ పి.భాస్కర్,విద్యాశాఖ జెడిలు మేరీ చంద్రిక,మొవ్వా రామలింగం,ప్రతాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పెడన మండలం లో వైసీపీ ఇంచార్జి ఉప్పాల రాము పర్యటన దృశ్యాలు

–పెడన( కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :




# జగన్, చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ

**అమరావతి,కలంకౌంటర్** : ఏపీ సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కు బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లేఖ రాశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక హెూదా సహా విభజన హామీలపై సభలో చర్చించాలని కోరారు. హామీల అమలుకు ప్రజల హక్కుల



తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు. అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతికి పంపాలని షర్మిల పేర్కొన్నారు.

# రేషన్ పంపిణీ చేసిన ఐ.ఎఫ్.సి ఫౌండేషన్



**కందుకూరు,కలంకౌంటర్** :ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 4 సంవత్సరముల నుండి నిరుపేదలకు, వితంతవులకు, వికలాంగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తూ వస్తున్న ప్రతి నెల 1వ తారీకు ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు పేదవారికోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సాజిద్, సెక్రెటరీ షంషిర్, ట్రజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్ షూద్దిన్ పాల్గొన్నారు.

# మోపిదేవి ఆలయ ఏసీగా పదోన్నతి పొందిన చక్రధర్‌రావు



**మోపిదేవి,కలంకౌంటర్** : మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ సహాయ కమిషనర్ గా నల్లం సూర్య చక్రధర్ రావు పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మోపిదేవి దేవస్థానంలో మీడియాతో మాట్లాడుతూ దేవస్థానంలో పనిచేస్తున్న సిబ్బందికి 62 సంవత్సరాలు రిటైర్మెంట్ కల్పించి నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.తనకు పదోన్నతి కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం మరియు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు, స్పెషల్ సిఎస్ కరికాల వలవన్ కు ఉన్నతాధి కారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ కలగజేయాలని ఆయన తెలిపారు.

# ప్రత్యేక హెూదా గురించి మాట్లాడే నైతిక హక్కు షర్మిలకు లేదు

● ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ● అయోధ్యకు ప్రత్యేక రైలు ప్రారంభం ● హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**గుంటూరు,కలంకౌంటర్** : చంద్రబాబు ఎందుకు ఢిల్లీ వెళ్తున్నారో మాకు తెలియదని, పొత్తుల వ్యవహారం బీజేపీ అగ్రనాయకత్వం చూసుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బుధవారం గుంటూరు రైల్వేస్టేషన్లో అయోధ్యకు రామభక్తుల కోసం ప్రత్యేకంగా బయలుదేరిన రైలును ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారనేది మీడియా చెబుతుంటే చూస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎవరితో భేటీ అవ్వాలో, పొత్తులు ఎవరితో పెట్టుకోవాలో తమ అగ్రనాయకత్వం చూసుకుంటుందని చెప్పారు. బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే వ్యవహారాల పై మాకు అవగాహన ఉండదన్నారు. అలాంటి విషయాలపై స్పందించడం సరికాదని, కొన్ని పరిమితులు ఉంటాయాని వెల్లడించారు. రాష్ట్రంలో ఏం జరగబోతుందో మీరే చూస్తారని, తినబోతూ రుచి అడగవద్దని చెప్పారు. జరుగుతున్న ప్రచారాలు చూస్తే మూడు నాలుగు రోజుల్లో పూర్తి క్లారిటీ వస్తుందన్నారు. రాష్ట్రం బాగుండాలి, రాష్ట్రంలో ప్రజా కంటక పాలన అంతం అవ్వాలి, ఆ నినాదంతోనే రాష్ట్ర బీజేపీ నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు. షర్మిలకు ప్రత్యేక హెూదా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ముందు ప్రత్యేక హెూదా అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని చెప్పారు. ప్రత్యేక హెూదా అంశాన్ని చట్టంలో ఎందుకు చేర్చలేదో ఆమె ఉండే పార్టీ నే అడగాలని తెలిపారు.

**అయోధ్యకు ప్రత్యేక రైలు ప్రారంభం :** అయోధ్యలోని బాలరాముని ఆలయం దర్శనార్థం గుంటూరు నుంచి రామభక్తులతో బయల్దేరిన అయోధ్య ప్రత్యేక రైలును బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ కార్యదర్శి వై.సత్య కుమార్, శివస్వామిజీ జెండా ఊపి ప్రారంభించారు. పురందేశ్వరి మాట్లాడుతూ ఏపీ నుంచి అయోధ్యకు వెళ్తున్న తొలి రైలు అని చెప్పారు. భక్తులు బాలరాముని దర్శనం కోసం వెళుతుంటే చూడాలని మాత్రమే వచ్చానన్నారు. 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో ప్రతిష్ట జరగడం చూస్తే ఆనందంగా ఉందని తెలిపారు.

# సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు - ఏపీ ఎలక్షన్ కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ, కలంకౌంటర్** : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనిఖీల పేరిట సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారాలకు ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అంత వరకు 10 లక్షలు అంతకంటే ఎక్కువ నగదు పట్టుబడితే దాన్ని జప్తు చేసి ఆదాయ పన్ను శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వివిధ శాఖల మధ్య పరస్పర సమాచార మార్పిడి, సమన్వయం కోసం ప్రత్యేకమైన యాప్ త్వరలో తీసుకువస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

# విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించిన పేర్ని నాని



**మచిలీపట్నం,కలంకౌంటర్** : కరగ్రహారం జగనన్న లేఔట్ డి బ్లాక్ నందు విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించిన శాసనసభ్యులు పేర్ని నాని .ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ,మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల ఇంచార్జ్ లు ,కో ఆప్షన్ సభ్యులు మట్టా తులసమ్మ ,మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్ బాపిరాజు ,ఎలక్ట్రికల్ డి ఈ ,ఎలక్ట్రికల్ సిబ్బంది ,పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని పలు పోలింగ్ బూత్ లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు.

–తిరువూరు (ఎన్‌టిఆర్‌జిల్లా),కలంకౌంటర్ :

# రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి

● ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , స్పెషల్ చీఫ్ సెక్రటరీ చీఫ్ కమిషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ని కలిసిన నేతలు



**విజయవాడ,కలంకౌంటర్** : రెవిన్యూ శాఖ చరిత్రలోనే పాక్షిక న్యాయాధికారి అధికారాలు కలిగి ఉన్న ఒక ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హెూదాలో ఉన్న వ్యక్తిని ఇంత కిరాతకంగా హత్య చేసి హతమార్చి 5 రోజులు గడిచిపోయినా ఈ రోజుకీ ఇటు ఉద్యోగుల భద్రత గురించి, అటు చనిపోయిన తహసీల్దారు రమణయ్య కుటుంబానికీ ప్రభుత్వం భరోసా కల్పించలేదని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరుతో నిందితులను శిక్షించేందుకు కాలయాపన చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , స్పెషల్ చీఫ్ సెక్రటరీ చీఫ్ కమిషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ని కలిసి తహసీల్దారు రమణయ్య దారుణ హత్య పై నిందితులను ప్రభుత్వం సత్వరమే కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని ఏపీ.అర్.యస్.ఏ రాష్ట్ర నాయకత్వం కోరింది. రెవిన్యూ శాఖ చరిత్రలోనే అత్యంత కిరాతక ఘటన జరిగి, తహసీల్దారు, ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హెూదాలో ఉన్న అధికారిని భూ వివాదాల విషయంలో హత్య చేసి 5 రోజులు గడిచిపోయాయి. రాష్ట్రంలోని యావత్ రెవిన్యూ శాఖ ఉద్యోగులు తీవ్ర భయందోళన లో ఉన్నారు. అందునా ఎన్నికల విధులకు వేరే జిల్లాలు, వేరే ప్రాంతాలకు వెళ్లి విధులు నిర్వహించాల్సిన సమయంలో ఈ దుర్ఘటన జరగడంతో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితల మధ్య విధులు నిర్వహించాలో అనే ఆందోళన ఇంకా రెట్టింపు అయ్యింది. ఈ రోజుకీ ఇటు ఉద్యోగుల భద్రత గురించి, అటు చనిపోయిన తహసీల్దారు రమణయ్య కుటుంబానికీ ప్రభుత్వం భరోసా కల్పించకపోవడం శోచనీయమాన్నారు. వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఏస్.జవహర్ రెడ్డిని, మంగళగిరి లోని సి.సి.ఎల్.ఏ కార్యాలయంలో జీ . సాయి ప్రసాద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, చీఫ్ కమిషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ని కలిసి తహసీల్దారు రమణయ్య పై కిరాతకంగా దాడి చేసి హత్య చేసిన విషయ-ంమై విజయవాడ రెవిన్యూ భవన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్రములోని అందరూ రెవెన్యూ ఉద్యోగుల మనోభావాలు, తీసుకున్న తీర్మానాలను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన వినతి పత్రాన్ని అందజేశారు.

**మెమొరాండం లోని ప్రధాన అంశాలు ఇవీ**..విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగుల పై దాడి చేయాలనే ఆలోచనే రాకుండా చట్టాలను ఇంకా కఠినతరం చేయాలని , అత్యంత కిరాతకంగా జరిగిన తహసీల్దారు రమణయ్య హత్య రాష్ట్రంలోని యావత్తు రెవిన్యూ ఉద్యోగులను అభద్రతా భావానికి గురిచేసిందని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న తహశీల్దార్ రమణయ్య హత్యకు కారకులను వెంటనే అరెస్ట్ చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా హత్యకు కారకులైన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, తహశీల్దార్ రమణయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, భార్యకు గ్రూప్-2 స్థాయి ఉద్యోగం కల్పించాలని తీర్మానించారు. జ్యూడిషియల్ అధికారాలు కలిగి ఉన్న ఒక ఎక్జిక్యూటిప్ మేజిస్ట్రేట్ హెూదాలో ఉన్న వ్యక్తిని ఇంత కిరాతకంగా హత్య చేసి హతమారిస్తే , సామాన్య రెవిన్యూ ఉద్యోగి పరిస్థితి ఏంటి? అని, రాష్ట్రంలోని ప్రతీ రెవిన్యూ ఉద్యోగి భయాందోళనలకు గురి అగుచున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ,ఉద్యోగుల భద్రత విషయంలో ప్రభుత్వం తక్షణమే ఈ క్రింది చర్యలు చేపట్టాలని కోరారు ఏ) భూమి విలువ అత్యధికంగా పెరిగిన పట్టణ ప్రాంతాలలో విధి నిర్వహణలో ఉన్న అధికారులు, ఉద్యోగులకు తక్షణమే భద్రత కల్పించాలి. బి) రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు నివాసం ఉండటానికి ఇంటెగ్రేటెడ్ రెవిన్యూ క్వార్టర్స్ ఏర్పాటు చేసి, అక్కడ తగిన భద్రతా ఏర్పాట్లు చెయ్యాలి. సి) భూ వివాదాల పరిష్కారం కొరకు , భూ ఆక్రమణ తొలగింపులో ఐ.ఏ.యెస్, ఐ.పి.యెస్ స్థాయి అధికారులతో ప్రత్యేక విభాగాన్ని ప్రతీ జిల్లాలో నియమించాలి. భూ రికార్డులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. డి) ప్రతీ మండలంలో స్వయంప్రతిపత్తి కలిగిన న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేయాలి, కోర్టు వివాదాలు ఎదుర్కోనుటకు తగినంత బడ్జెట్ ఇవ్వాలి, తద్వారా కోర్టు వివాదాలు త్వరితగతిన పరిష్కారం కోసం తోడ్పడాలి. ఈ) రెవిన్యూ ఉద్యోగులపై దాడి కి పాల్పడిన కేసుల విషయంలో ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, న్యాయం చెయ్యాలి. ఎఫ్) పట్టణ ప్రాంత మండలాలు, భూవివాదాలు ఎక్కువగా ఉన్న సెన్సిటివ్ మండలాలలో తగినంత సిబ్బందిని నియమించాలి. జీ) ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఉద్యోగుల పై దాడి జరిగితే , నిందితులను వివిధ కారణాలతో తప్పించుకు పోకుండా, కఠినంగా శిక్షించేలా ఐ.పి.సీ లో మార్పులు చేయాలి. ఈ విషయాల పై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , స్పెషల్ చీఫ్ సెక్రటరీ చీఫ్ కమిషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ పై విషయాలు అన్నీ వీలైనంత త్వరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని మంగళగిరి లోని సి.సి.ఎల్.ఏ కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ, చీఫ్ కమిషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ని కలిసిన వారిలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర సహ అధ్యక్షుడు పితాని త్రినాథ్ రావు, గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడు ఏ.సాంబశివ రావు, గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవ ప్రారంభంలో కోన





**ఉయ్యూరు,కలంకౌంటర్ :** తేజ డిజిటల్స్ 3వ వార్షికోత్సవ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. ఈ కార్యక్రమం లో సుధీర్ డిపో అధినేత నూకల సాంబశివరావు,రత్న గ్రూప్స్ అధినేత ప్రసాద్ రాజు, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సన్నిధి నాగ సాయి, జిల్లా ప్రతినిధులు, ఉయ్యూరు మానవతా సంస్థ ప్రతినిధులు, వివిధ స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, మహాసభ కార్యదర్శి వెంట్రప్రగడ వీరాంజనేయులు, ఈ సి మెంబర్ రఘు,శివాలయం చైర్మన్ కుటుంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం అభివృద్ధి పథంలో నడిపిస్తా : యార్లగడ్డ





**గన్నవరం,కలంకౌంటర్ :** గత ఐదు సంవత్సరాలు కాలంగా అభివృద్ధిలో వెనుకబడిపోయిన గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గన్నవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం గన్నవరం మండలం మెట్లపల్లి, కొత్తగూడెం, చిక్కవరం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన తమ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందించబోయే సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పరిశ్రమలు మూతపడటంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గన్నవరంలో మూతపడిన పరిశ్రమలను తెరిపించి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బ్రహంలింగయ్య చెరువును రూ.100కోట్ల ఖర్చుతో రిజర్వాయర్ గా అభివృద్ధి చేసే పనులను అప్పట్లో సీఎం హెూదాలో చంద్రబాబునాయుడు ప్రారంభించగా ఈప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పనులు నిలిచిపోయాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రహ్మలింగయ్య చెరువు రిజర్వాయర్ గా అభివృద్ధి చేయటంతోపాటు ఈ ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని హామీల వర్షం కురిపించారు. గన్నవరం అంటే మట్టి, గ్రావిల్ మాఫియాకు అడ్డాగా మారిందని ఈమాఫియాను అడ్డుకుంటామన్నారు. గన్నవరంలో పూర్వపు ప్రశాంతత నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని యార్లగడ్డ హామీ ఇచ్చారు. అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని కాపాడే సత్తా కేవలం చంద్రబాబు నాయుడు కి మాత్రమే ఉందన్నారు. అప్పులపాలయిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. రాష్ట్ర విభజన వల్ల ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని 5ఏళ్ళు అభివృద్ధి పరంగానూ, సంక్షేమ పథకాల అమలులోను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన సంగతిని గుర్తుచేశారు. మరో 70రోజుల్లో ఎన్నికలు వస్తాయని ప్రజలందరూ టీడీపీ,జనసేన ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరావు ఆళ్ల గోపాలకృష్ణ బోడపాటి రవికుమార్ జూపల్లి సురేష్ మండవ అన్వేష్ పరుచూరి నరేష్ జొన్నలగడ్డ సుధాకర్ శోభనాద్రి పోతురాజు కోటేశ్వరరావు సత్యనారాయణ రాంబాబు అనిల్ ఖాలేషా వీరపనేనిగూడెం పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరావు రాష్ట్ర రైతు సంగం ఉపాధ్యక్షుడు మండల మైనార్టీసెల్ అధ్యక్షులు అభ్యులాజ్ షేక్ తదితరులు పాల్గొన్నారు....

# దుర్గమ్మ సన్నిధిలో బడ్జెట్ ప్రతులకు పూజలు





**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో బుధవారం 2024%--%25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్.రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, అదనపు కార్యదర్శి (ఎఫ్ఏసీ) బి.సునీల్‌కుమార్‌రెడ్డిలు బడ్జెట్ ప్రతులతో ఇంద్రకీలాద్రికి విచ్చేయగా ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు సాదరంగా స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్న రాష్ట్ర ఆర్థికశాఖ బృందం బడ్జెట్ ప్రతులను అమ్మవారి చెంతన ఉంచి పూజలు జరిపించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ ఛైర్మన్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావులు, ఏఈవో రమేష్‌బాబు అమ్మవారి ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందచేశారు.

# బీసీల సత్తా చాటుదాం - పెత్తందారి జగన్ను తరిమికొడదాం కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తిన కొల్లు రవీంద్ర బీసీలు అంతా ఏకతాటి పై వచ్చి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుదామన్నారు. ఈ బీసీ వ్యతిరేక ప్రభుత్వానికి ఇంకా 60 రోజులే మిగిలిఉన్నాయి. బీసీలు గొంతు ఎత్తుతుంటే తాడేపల్లిలో జగన్ కి దడ.. అందుకే బీసీలను అడుగడుగునా అడ్డుకుంటూ అక్రమ అరెస్టులు చేస్తున్నాడు. బీసీలను అక్రమ అరెస్టులు చేస్తే భయపడతావ్ అనుకున్నావేమో జగన్ రెడ్డి.. భయం మా బీసీల బయోడేటా లోనే లేదు జగన్. నారా చంద్రబాబు గారి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బీసీలకు చైతన్య పరిచే విధంగా జయహో బీసీ కార్యక్రమం చేపడుతున్నాం. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు జరిగిన అన్యాయాలను వివరిస్తూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కల్పించే హక్కులను తెలియజేస్తున్నాం. 962 "జయహెూ బీసీ" సభలు ప్రతి మండలంలో ఒక సభ నిర్వహించడానికి ప్రణాళికను సిద్ధం చేసుకున్నాం. ఇప్పటికే 800 పైగా సమావేశాలు పూర్తి చేసుకున్నాం. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా బీసీలకు మాత్రం అన్న నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాతే స్వాతంత్రం వచ్చింది. బలహీన వర్గాల ప్రజలు బతికే హక్కు లేదా.... తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీకు అండగా తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఉన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు,మైనార్టీలనే కాకుండా సొంత సామాజిక వర్గాన్ని కూడా నట్టేట ముంచాడు జగన్ రెడ్డి.. 2024లో తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం తథ్యం.. వందలాది బీసీలను పొట్టన పెట్టుకున్న రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీల ధనమాన ప్రాణాలకు రక్షణ లేదు. జగన్మోహన్ రెడ్డి అధికారం దిగిపోవడనికి "సిద్ధం" గా వున్నారు. వైసిపి పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాకుండా చూసుకోవాలి. అందుకే ముందుగా ప్రజలకి "సిద్ధం" సింబాలిగ్గా చెప్తున్నాడు. ప్రజలు గమనించాలి. బీసీల కోసం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొచ్చే విధంగా నారా చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఎన్నికలకు రెండు నెలల ముందు కులగణన పేరుతో రాజ్యాంగ ఇతర వాలంటీర్లను ఇంటింటికి తిప్పి వేలిముద్రలు వేయించుకుంటున్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తే మా టెంట్లను పీకేసి మమ్మల్ని అక్రమ అరెస్టు చేశారు. ఈ రాష్ట్రం కోసం అనునిత్యం పాటుపడే వ్యక్తిని అక్రమ అరెస్టు చేశారు. ఈ ప్రపంచంలో ఎంతోమందిని అరెస్టు చేశారు, కానీ ప్రపంచంలో ఏ నాయకుడికి రానంత స్పందన నారా చంద్రబాబుకి వచ్చింది. 80 దేశాలకు పైగా రోడ్లపైకి వచ్చి ముక్తకంఠంతో వారు నిరసన తెలియజేయడం ప్రపంచంలో ఏ నాయకుడికి దక్కని గౌరవం. అరటిపళ్ళు బండి దగ్గర మేక నమిలి నట్టు గుట్కా నములుతున్న కొడాలి నాని చంద్రబాబు కోసం మాట్లాడితే తరిమి తరిమి కొడతాం. పొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్య నీ అతి కిరాతకంగా చంపించారు. మాచర్లలో తోట చంద్రయ్యని జై జగన్ అని చెప్పమంటే లేదు జై చంద్రబాబు అని ప్రాణం విడిచాడు. రేపల్లెలో పసి బాలుడు అమర్నాథ్ గౌడ్ ని అతి కిరాతకంగా చంపిన వ్యక్తిని రోడ్డు మీద ఊరేగించారు. నిన్న కాక మొన్న మాచర్ల నియోజకవర్గంలో శ్రీకాకుళం నుంచి వేట కోసం వచ్చిన మత్స్యకార సోదరుడిని వైసిపి ఎమ్మెల్యే వేధింపులకు గురిచేసి ఆత్మహత్య చేసుకునే విధంగా చేశాడు. వచ్చేది తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వమే.. చంద్రబాబును ఏ జైల్లో అయితే అక్రమంగా పెట్టించావో అదే జైల్లో అదే బ్లాక్ లో నిన్ను చిప్పకుడు తినిపించే రోజు అతి దగ్గరలోనే ఉంది జగన్ రెడ్డి.





# నా సంపాదన ప్రజలకు పంచేందుకు సిద్ధమే

- జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్






**మంగళగిరి,కలంకౌంటర్ :** రాబోయే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వంలో ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పుడున్న పథకాలకు అదనంగా డబ్బులు జోడించి ఇస్తామే తప్ప వాటిని రద్దు చేసే ఆలోచనే లేదన్నారు. ప్రమాదంలో మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు ఉమ్మడి నిధి ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. తన సంపాదన ప్రజలకు పంచేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. జనసేన-తెదేపా వస్తే ఎంత ఉదారంగా ఇవ్వగలమో చూపిస్తామన్నారు. పేదలకు ఏనాడూ జగన్ జేబులో నుంచి ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. డ్వాక్రా మహిళల సమస్యల పరిష్కారానికి అధ్యయనం చేస్తున్నామన్నారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 226 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్టు చెప్పారు. పవన్ సొంత నిధుల నుంచి రూ.3.5 కోట్లు ఇచ్చారని తెలిపారు.


కలంకౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..
సెల్ : 9346935672



శ్రీమాత్రే నమః
వైదిక ధర్మ ప్రవర్ధక సంఘం
రిజిష్టర్డ్
మచిలీపట్నం
ది. 08-02-2024 గురువారం
మాస శివరాత్రి సందర్భముగా
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నందు
గాంధీబొమ్మ శివాలయం, మచిలీపట్నం
ఉ॥ గం. 6-30 ని.ల నుండి శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారికి
మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకములు, రుద్రహోమం
ఉదయం గం. 9-30 ని.లకు
పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగము జరుపబడును.
గమనిక : ది. 08-02-2024 గురువారం
మాస శివరాత్రి సందర్భముగా సా॥ 6- 00 గం॥ లకు
శ్రీ భద్రాద్రి రామాలయం
రుస్తుంబాద, మెయిన్ రోడ్డు, మచిలీపట్నం
విష్ణుసహస్రనామ పారాయణ, పూజ
జరుపబడును.
పై కార్యక్రమములలో భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించగలరు
ఇట్లు : వైదిక ధర్మ ప్రవర్ధక సంఘం
సెల్ : 9440393694, 9247169833


# ఆరోగ్య ఆంధ్రప్రదేశే సి.యం లక్ష్యం.. మున్సిపల్ కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డి

- ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం ప్రారంభం

**కందుకూరు,కలంకౌంటర్ :** రాష్ట్రంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ని సంపూర్ణ రోగ రహిత రాష్ట్రంగా నిలపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం అని కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్ కె వి కృష్ణారెడ్డి అన్నారు స్థానిక సచివాలయం పరిధిలో ఉన్న 3వ సచివాలయం నల్లమిల్లి వారి తోట నందు జరిగినది జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం కు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సకాలంలో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు అని అన్నారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం ప్రారంభం అవుతుంది కాబట్టి సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సిబ్బంది అనారోగ్యం వల్ల బాధపడే ప్రతి ఒక్కరికి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి సలుపుతున్నది అందరూ బాధ్యత వహించి సహకరించాలని మనవి చేశారు. శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డి పర్యవేక్షణలో కందుకూరు అర్బన్ పరిధిలోని సచివాలయం లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఫలితాలు ప్రజలకు సుపరిపాలన అందించాలనే ఉద్దేశం, ప్రజలందరికీ ఆరోగ్యం అందాలని జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని మనవి చేసారు. మెడికల్ క్యాంపు నందు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జనరల్ డాక్టర్, ఆర్థోపెడిక్, కంటి డాక్టర్, చిన్న పిల్లల డాక్టర్ పాల్గొన్నారు. రోగులను పరీక్షించి తగిన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, మున్సిపల్ డి ఈ రమేష్, ఎ.ఈ లోకేష్ , కృష్ణ బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ ప్రతినిధి పాశం కొండయ్య, సచివాలయం కన్వీనర్లు చీమకుర్తి కృష్ణారెడ్డి, కందుకూరి శ్రీనివాస దీక్షితులు, క్రిస్టియన్ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ గోపనబోయిన నర్సయ్య, ఎఏడీ మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, మున్సిపల్ సిబ్బంది కార్తికేయ, కొండయ్య సచివాలయం సిబ్బంది



అనూషా,యేసునాథం, ఎ. యన్ .యం మాలతీ , వాలెంటీర్లు ఇనకొల్లు పూర్ణ సాయి చందు, యం. కోమలి, జె. కావ్య ,గృహ సారథులు ఇనకొల్లు మస్తానయ్య, తిరుపాలు రెడ్డి, సత్యవతి, కల్పనా కృష్ణారెడ్డి,ధనేకులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అంగన్వాడి సూపర్ వైజర్ షకీలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లలు, బాలింతలకు అందించే వైయస్సార్ బలవర్ధకమైన పోషకాహారం కిట్టుతో తయారు చేసిన వంటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, మెడికల్ ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com